# ఓ రంగి కథ

శ్రీ క. సూరిబాబు.

చండ ప్రచండ మార్తాండుని తలిరిన ప్రతాపం అంతా చూసి, అలిసిపోయి పశ్చిమాద్రికి ఒరిగి పోతున్నాడు దినకరుడు. ఎక్కడెక్కడో తమ తమ వ్యాపారాలను కట్టిపెట్టుకొని గూళ్ళకు చేరుకుంటున్నాయి పక్షులు. చల్లని పిల్ల వాయువులు వీస్తున్నాయి. వాతావరణం నిర్మలంగా, ప్రశాంతంగా వుంది. ఒక భవనం లాంటి యింటిలో ఒక్కడే కుర్చీలో కూర్చొని మద్యపాన లోలుడై స్వర్గలోకాల్లో విహరిస్తున్నాడు రామచంద్ర మూర్తి, అలియాస్ ఊరి ప్రెసిడెంట్. ధనబలం, కండబలం అతని గుప్పిట్లో మస్తుగా వున్నాయి. తనముందు ఒక టేబిల్, దానికి ఆనుకొని వున్న సోఫా, టేబుల్ కిరువైపులా కుర్చీలు వున్నాయి. టేబిల్ పై రకరకాల మద్య పానీయాలు పారనం చేస్తున్నాయి. టేబుల్ ప్రక్కన క్రింద ఖాళీ బాటిల్స్ పడిపోయిన వస్తాదుల్లా పడి వున్నాయి. ఒకొక్క బాటిల్ తెరవబోవడం, గ్లాసును నింపడం, ఆగ్లాసులు ఖాళీలవడం జరుగుతున్నది. నిషాలో మునిపోయిన రామచంద్రమూర్తి కళ్లు చింత నిప్పుల్లా మెరుస్తున్నాయి. హుషారుగా బాటిల్స్ ఖాళీ చేస్తున్నాడు. అతని హృదయం ఆనందంతో పరవళ్లు త్రొక్కుతూంది. ఎక్కడెక్కడో గాలిలో తేలి పోతున్నట్టుగా అనుభవం పొందుతున్నాడు. అత డెన్నాళ్ళనుంచో యిటువంటి సమయం కోసం కాచుకుని కూర్చొన్నాడు. రావల్సిన సమయం వచ్చింది. అత్యంత సంబరపడిపోతున్నాడు. మదించిన ఏనుగు గుండెకాయ దొరికిన సింహంలా, ఎన్నాళ్ళనుంచో ఎదురు చూస్తున్న నక్కకు, కోడిపుంజు మాంసం దొరికినట్లుగా సంబర పడి పోతున్నాడు. కావాలనే తన భార్యామణి యింటికి పంపించాడు...యింట్లో ఒక్కడే వున్నాడు. ఒకదాని తర్వాత ఒకటి జోరుగా, హుషారుగా బాటిల్సు ఖాళీ చేస్తున్నాడు. ప్రతి బాటిల్ లోను, తనకిష్టమైన ఒక అపురూప లావణ్యవతి కనిపిస్తుంది... అదే... అదే... రంగి...రంగి, చాలా అందంగా మిల మిలా మెరిసిపోతూ రంభను మించి వుంటుంది...రంగి ఎవరో కాదు. తన పనిమనిషి, తన యింట్లో నౌకరు వెంకన్న భార్య... తన యింట్లో వెంకన్నకు నౌకరీయిప్పించడానికి కారణం రంగి అందంగా వుండటమే అని అతనికి తెలుసు. అందంగావున్న ఏ ఆడదైనా రామచంద్రమూర్తి కళ్ళో పడవలసిందే. రామచంద్రమూర్తిని తప్పించుకొని ఏ ఆడది బ్రతికి బాగుపడలేదు ఆ ఊళ్ళో. రంగి కోసం ఎన్నాళ్ళ నుంచో వలలు పన్నుతున్నాడు ప్రెసిడెంట్. కాని అవకాశం చిక్కలేదు... ఈ రోజెలాగైనా రంగిని వశపరచుకోవాలనే తలంపుతోనే అన్ని ఏర్పాట్లు గావించుకున్నాడు. భార్యను ప్రక్క ఊరికి, రంగి మొగుడ్ని ఇంకోపని మీద పంపించివేశాడు.

ప్రతిరోజు సాయంకాలం పొద్దుగూకే టప్పుడు రంగి ప్రెసిడెంట్ యింటికి వస్తుంది ఏదైనా యింటి పనులు చేయడానికి. ఈరోజు కూడా తప్పకుండా వస్తుందనే ఆశతో ఉచ్చులు పన్ని యింట్లో ఒక్కడే కూర్చొన్నాడు. రంగి వచ్చే సమయం అయ్యింది, ప్రెసిడెంట్ మనస్సు ఆఘమేఘాలమీద తేలియాడుతూంది. నిగ్రహించుకోలేక పోతున్నాడు...రంగి తన ఒళ్లోవాలి పోయిందనే సంబరపడి పోతున్నాడు...రంగితో ఏమేమో ఊహించుకుంటున్నాడు...రంగి ఒక వేళ రాదేమో!...ఛ!... ఈ వేళ రాకపోవాలా?... నిజంగా వస్తుందా?...అనేక ప్రశ్నలు అతని మస్తిష్కంలో పోట్లాట చేస్తున్నాయి. నర్తన శాలలో సైరంధ్రికోసం కాచుకున్న కీచకుని అవస్థలా వుంది ప్రెసిడెంట్ పరిస్థితి.

ఇంతలో తలుపు దగ్గర చప్పుడు...ఉలిక్కి పడ్డాడు ప్రెసిడెంట్...మెల్లగా తలుపు త్రోసుకొని రంగి లోనికి ప్రవేశించింది.

అయ్యగారూ!...అంటూ పిలిచింది. ఆ!... అమ్మ గారా!... మేడమీద వున్నాను... రా!... తడబడుతూ ఓరకంట చూస్తూ అన్నాడు ప్రెసిడెంట్.

ప్రెసిడెంట్ని ఆస్థితిలో చూసిన రంగి గాభరా పడింది. భయం భయంగానే మెల్లగా మెట్లు ఎక్కి మేడమీద గదిలోనికి వెళ్ళింది.

అయ్యగారూ!...అంటూ చిన్న కేక వేసింది సమాధానం రాలేదు... కాని దబ్బున తలుపులు వేసిన చప్పుడు వినబడ్డాయి... వెంటనే వెనక్కి తిరిగింది. ఎప్పుడొచ్చా

లో గాని, ప్రెసిడెంట్ కలలోనైనా కోర్కెలు గడ చేస్తున్నాడు... రంగి గుండెల్లో అగ్ని పర్వతం బ్రద్దలయినట్లయింది... భయం భయంగా ... బాబుగారూ! ..., మీరా! ... అంది.


అవును ... నేనే ... రంగి ... గాభరాపడకు ... మాటలు తడబడ్డాయి ప్రెసిడెంట్‌కి.

బాబుగారూ!...ఏంటిది?...అమ్మగారు లేరా?... భయంగా అంది రంగి.

లేరు...పుట్టింటికి వెళ్ళారు...నవ్వుతూ అన్నాడు ప్రెసిడెంట్. ఆ నవ్వు చాలా వికారంగా వెటకారంగా వుంది.

బాబుగారూ!...ఉన్నారని చెప్పారు?...ఎందుకు తలుపు గడ వేశారు?......నాకు చాలా భయంగా వుందండి!...కళ్ళు తిరుగుతున్నాయండి!...పైకి లేవడానికి ప్రయత్నిస్తూ అంది.


ప్రెసిడెంట్ అడ్డగా నిలబడి...రంగీ!...నిన్ను కళ్ళారా చూసినప్పటినుంచి నీతో చాలా కబుర్లు!...రంగీ!...సుఖంగా అందంగా వుంటావు!...నిన్ను... నిన్ను...రంగీ!...పక్కనే పాటి!...అంటూ మీదికి రాబోయాడు ప్రెసిడెంట్.




రంగి తప్పించుకుంటూ...బాబుగారూ!...ఏంటిది...నేన్నలాంటిదాన్ని గానండి!...నన్నొదిలెయ్యండి!..మీకు పున్నెం వుంటాది! ప్రాధేయపడుతూ అడిగింది రంగి.

నేను మాత్రం అలాంటి వాడినా రంగీ!...ఏదో సరదాగా, సాయంకాలం నా కోర్కె తీర్చిందావు అంతే!...నీ పొందు కోసం తపించాను... భయం లేదులే! నేనున్నాను గా! నీకేం అవదా రానివ్వను!...రంగీ... నువ్వు ఒప్పుకున్నావంటే నిన్ను మహారాణిని చేస్తాను!

అమృతా ఫిలింసువారి "అన్నదమ్ముల కథ" లో బాలయ్య - పండరీబాయి



నిన్ను కిరి సంవత్సరాలలో మూలేస్తాను... భోదపరుస్తూ అన్నాడు ప్రెసిడెంట్.

వద్దు!...బాబుగారూ!...నాకిట్టాంటి పనులు నచ్చవు నన్నిలా బతకనివ్వండి!...తప్పు బాబుగారూ!...మీకిట్టాంటివి తగవు...హెచ్చరిస్తున్నట్లుగా అంది.

రంగీ!...గర్జించాడు ప్రెసిడెంట్...నేను ప్రాధేయ పడుతున్నా నీవింత బెట్టు చేస్తున్నావు...నేను తలుచుకుంటే నిన్నిప్పుడే నా దాన్నిగా చేసుకోగలను! ఇక్కడెవ్వరూ రారు!.. వచ్చినా అంతా నీమీదే ఉమ్మేస్తారు...ఒంటరిగా వున్న నా గదిలోకొచ్చావని ...తెలిసిందా!...నేను తలుచుకుంటే నిన్ను క్షణంలో బలవంతంగానైనా సరే!...మర్యాదగా నీ కల్లబొల్లి ఏడుపులు కట్టిపెట్టి లొంగిపో...ఉక్రోషంగా అన్నాడు.

బాబుగారూ!...దయ తలచండి...నామీద పడకండి!...రంగి కళ్ళ వెంట నీళ్ళు కారుతుండగా... ఏడుస్తూ అంది.

రంగీ!...నీ కెంత చెప్పినా బుర్ర కెక్కడంలేదు... ఇంతమంచి అవకాశం మళ్ళీరాదు...రంగి మీదకు వస్తూ అన్నాడు.

బాబుగారూ!...వద్దండీ!...వెనక్కి జరుగుతూ అంది రంగి.

రంగీ!...అంటూ ఆమె రెండు భుజాలు పట్టుకున్నాడు ప్రెసిడెంట్. పొడవైన అతని రెండు బాహువుల మధ్య ఇరుక్కుపోయింది రంగి. బాహువులు రెండు గట్టిగా బిగించాడు...రంగి గిలగిలా గింజుకుంటూ అతని బాహువుల బంధం నుండి విడివడ్డానికి విశ్వప్రయత్నం చేస్తోంది. కాని ఆజానుబాహుడైన, ఆ ప్రెసిడెంట్ ముందు సుకుమారియైన రంగి ఎంత...రంగిని గట్టిగా పట్టుకొని, ఎత్తుకొని మంచంపై పడవేశాడు ప్రెసిడెంట్ ...మంచంపై ముడుచుకొనిపోయింది రంగి...మదించిన సింహం లేడిపిల్లపై ఉరికే విధంగా, రంగిపై బడ్డాడు ప్రెసిడెంట్...రంగి తప్పించుకోడానికి శత విధాలా ప్రయత్నిస్తుంది...కాని ప్రెసిడెంట్ గజబలం ముందు లేడి పిల్లలా గిలగిలా తన్నుకుంటుంది రంగి...రంగిని పూర్తిగా ఆక్రమించాడు ప్రెసిడెంట్...చేపపిల్లలా అల్లాడిపోయింది రంగి...రంగి సర్వస్వం దోచబడుతూ ఉండగా, ఎక్కడో మారుమూల నక్కల అరుపులు వినిపించాయి.

✱ ✤ ✱

మంచంపై శవంలా పడుకొని ఉన్నాడు ప్రెసిడెంట్. ఉచ్ఛ్వాస నిశ్వాసాల తాకిడికి అతని విశాలమైన ఛాతీ, ఫ్యాక్టరీలో పిస్టన్ రాడ్‌లా, పైకి క్రిందికి ఊగుతుంది. రంగిని అనుభవించానన్న తృప్తితో అతని కళ్ళు మిలమిలా మెరిసి పోతున్నాయి. ఆనందం అతని హృదయంలో భరతనాట్యం చేస్తోంది. గోడ మీద గడియారం తొమ్మిది గంటలు కొట్టింది...చిన్న కునుకు తీశాడు...

దభీమని తలుపు తెరుచుకోవడం, ఏమండీ!.., అన్న కేక ఒకసారి వినిపించటంతో ఉలిక్కిపడి లేచాడు ప్రెసిడెంట్...వెంటనే గదిలోంచి ముందు వరండాలాంటి నడవలో వచ్చాడు. ఎదురుగా తన భార్య సీతామహాలక్ష్మి, చెదిరిపోయిన తలతో, నలిగిన చీరతో, చెమటలు క్రక్కుతూ, ఎంతో దూరం నుంచి పరుగెత్తి వచ్చి అలసిపోయిన దానిలా నిలబడి ఉంది...ఏమండీ!.... అంటూ బావురుమంటు వచ్చి భర్తను చుట్టుకుపోయింది సీతామహాలక్ష్మి.

సీతా!.....ఏం జరిగింది?...ఏమిటిలా వున్నావు?... ఇంత రాత్రప్పుడు వచ్చావేం?...అమ్మను చూసి వస్తానంటూ ఆశ్చర్యంగా అన్నాడు ప్రెసిడెంట్.


సీతామహాలక్ష్మి వెక్కి వెక్కి ఏడుస్తోంది ఏమండీ!. మీరు వెంటనే బయలుదేరండి. మన వెంకన్న లేడూ?..చాలా ఆపదలో వున్నాడు.. ప్రక్కనున్న పట్నంలో ఆసుపత్రికి తీసుకెళ్ళాలి.... పాపం చాలా గట్టి దెబ్బలు తగిలాయి. వెంటనే బయలు దేరండి!.... అతన్నెలాగైనా మనం కాపాడాలి. రంగితో ఈ విషయం అప్పుడే చెప్పకండి.. మనం వెంకన్నను చూసి, ఆ తరువాత నెమ్మదిగా రంగిని కూడా తీసుకెళ్ళవచ్చు.. ముందే వెంకన్న ప్రమాదంలో వున్నాడని తెలిస్తే రంగి గాభరా పడుతుంది... అంటూ తడబడుతూ గాభరాగా చెప్పింది.

అసలింతకీ ఏం జరిగింది... సీతా!... ఆశ్చర్యంగా అన్నాడు ప్రెసిడెంట్.

ముందు మీరు వెంటనే బయలుదేరండి.... నేను ట్రైనులో జరిగిన సంగతంతా చెప్తాను. అంటూ భర్తను బయలుదేర తీసింది సీతామహాలక్ష్మి.

దారిలో వెళ్తుండగా చెప్పుకుపోతూంది సీతామహాలక్ష్మి.... నే వెళ్ళేసరికి ఇంటి దగ్గర అన్నయ్య, వదినా లేరండి.. ఎక్కడికో వెళ్ళారని ప్రక్క యింటి వాళ్లు చెప్పారు. వచ్చేస్తారు కదా అని సాయంకాలం వరకూ చూస్తున్నాను.... ఎంతకీ రాకపోయేసరికి. ఇంకెందుకని అనుకొని యింటికి తిరుగు ప్రయాణం కట్టాను. అక్కడెవరో జట్కా వాడుంటే, వాడిని పిలిచి బేర మాడి, జట్కా ఎక్కాను....వాడెవరో మంచివాడను కున్నాను గాని, ఇలా జరుగుతుందని ఊహించలేదండి? సగం దూరం వచ్చేసరికి కొద్దిగా చీకటి పడింది... దారి మసక మసకగా కన్పిస్తుంది. వాడు మెల్లిగా దానిని మళ్ళించి ఇంకెక్కడికో తీసుకుపోయాడు. అక్కడెక్కడో ఒక పాడుబడ్డ యింటిలా వుంది అక్కడికి తీసుకు వెళ్ళి, ఆ వెధవ నన్ను దిగమని, చిన్నగా కూత వేశాడు.. వెంటనే ఆ పాడుబడ్డ యింటిలోంచి ఇంకొక


Use Always...




REGD. NO. 300188

ARE THE BEST IN THE MARKET

ఇద్దరు మనుష్యులు బైటకు వచ్చారు.... ఇక నా ప్రాణాలు పైనే పోయాయి. వాళ్ళతో అఘాయిత్యం తలపెడతారని భయపడ్డట్టుగానే అయ్యింది. ఆ యిద్దరూ నా రెండు చేతులూ గట్టిగా పట్టుకోగా, మూడవ వాడు, నా వొంటి మీద నగలన్నీ ఒలిచి తీసుకున్నాడు. అంతటితో విడిచి పెడతారనుకున్నాను కాని ఆ వెధవలు నన్ను వదలకుండా, ఆ యింటిలోనికి తీసుకొని పోయి నన్ను బలాత్కరించడం మొదలు



శ్రీరామ చిత్రవారి 'ముత్యాల ముగ్గు' చిత్రంలో ఒక సన్నివేశం.

పెట్టారు... నేను గింగిరా తన్నుకుంటున్నాను... ఒకడు నా ఒంటి మీద చీరను లాగెయ్యడానికి ప్రయత్నిస్తుంటే, నేను పెద్దగా అరచివేశాను ఇంతలో ఎక్కడ్నుంచి వచ్చాడో గాని, భగవంతుడిలా, మన వెంకన్న గభాలున అక్కడికి వచ్చి, నా చీర పట్టుకొని లాగుతున్న వాడి డొక్కలో ధభీమని తన్నాడు. వెంటనే ముగ్గురూ కలిసి వెంకన్నపై బడ్డారు.. పాపం వెంకన్న కత్తిపంచన లేకుండా వాళ్ళతో దెబ్బలాడాడు.. నేను లోపల పైకి వచ్చి పెద్దగా కేకవేసి నలుగురైదుగురు మనుష్యులను వెంట పెట్టుకొని వచ్చాను... కాని అప్పటికే... అప్పటికే ఆ దుండగులు వెంకన్నను చిత్తుగా కొట్టి పడవేసి, పారిపోయారు. వెంకన్నకు స్పృహ లేదు... వెంటనే ఆ మనుష్యుల్ని ప్రాధేయపడితే, వెంకన్నను పట్నం తీసుకొనిపోయి, హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళిపోయి, నన్నింకొక జట్కా ఎక్కించి యిక్కడికి పంపారు... అంటూ ఆయాసపడుతూ జరిగింది చెప్పింది సీతామహాలక్ష్మి.

★ ★ ★

కారు హాస్పిటల్ ముందాగింది... రామచంద్రమూర్తి సీతామహాలక్ష్మి హడావుడిగా హాస్పిటల్లోనికి జొరబడ్డారు... సీతామహాలక్ష్మి వెంకన్నను తీసుకొచ్చిన మనుష్యులను గుర్తుపట్టింది.

అదుగోండి!... అక్కడున్నారు... వారే... అంటూ వాళ్ళ దగ్గరికి వెళ్ళి ఏమండీ?... వెంకన్న కెలా వుంది?... అంటూ గాభరాగా అడిగింది.

ఏమో నమ్మా!... వెంకన్నను లోపల వేశారు... డాక్టరుగారు ఏవేవో యింజక్షన్లు యిస్తున్నారంట!... పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుందని మాత్రం నర్సు చెప్పింది... డాక్టర్ గారింకా లోపల్నుంచి రాలేదు... అంటూ చెప్పారు వాళ్ళు.

అరగంటపోయిన తరువాత డాక్టర్ గారు లోపల్నించి వచ్చి, పెదవి విరుస్తూ—ప్చ్... అయామ్ సారీ!... వెంకన్న చనిపోయాడు... అన్నాడు మెల్లిగా.

బాధపడుతుంది సీతామహాలక్ష్మి... రామచంద్రమూర్తి మనస్సులో బాధపడ్డాడు.

సీతామహాలక్ష్మి దుఃఖానికి అంతులేదు తన మానం కాపాడిన వెంకన్న భార్యను ఆదుకోవాలన్న తలంపుతో... ఏమండీ!... వెంటనే పదండి! రంగిని మనం వెంటనే చూడాలి. అది యీ వార్త విని ఏమైపోతోందో. పాపం!... వెంకన్నంటే దానికి ప్రాణం అండీ! దాన్ని మనం ఎలాగైనా కాపాడాలి అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ భర్తతో చెప్పింది.

కారు తిన్నగా వచ్చి రంగి యింటి ముందాగింది.. హడావుడిగా దంపతులు ఇద్దరూ, రంగి యింటిలోనికి వెళ్ళడానికి తలుపులు గట్టిగా కొట్టారు.. అంతే!... ఇద్దరూ నిశ్చేష్టులయ్యారు... చిన్న గుడ్డి దీపం వెలుగులో వారి కెదురుగా దూలానికి రంగి శవం వ్రేలాడుతుంది.... ఏమండీ?... అంటూ కెవ్వున గావుకేక వేసింది సీతామహాలక్ష్మి... ఏమిటండీ యిదీ వెంకన్నపై ప్రేమను చంపుకోలేక తన ప్రాణానే బలి తీసుకుందండీ రంగి! అంటూ ఏక ధాటిగా ఏడ్వ నారంభించింది ఏమీ తోచని సీతామహాలక్ష్మి... రామచంద్రమూర్తి తృప్తిగా నిట్టూర్చినట్టు సీతామహాలక్ష్మి కనిపెట్టలేకపోయింది.

✠ ✠ ✠

"అనుబంధం"

ఇప్పటివరకు మూడు పాటల చిత్రీకరణతో ఏడురీళ్ళ చిత్రం పూర్తి అయిన "అనుబంధం" మళ్ళీ షెడ్యూలు ప్రకారంగా త్వరలో షూటింగు ముగించుకొని, విడుదల అయ్యే సన్నాహంలో సిద్ధమవుతోంది. ఎస్. రాజేశ్వర రావు సంగీత సారధ్యంలో రమణీయంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో కృష్ణంరాజు, చంద్రమోహన్, శ్రీధర్, రావుగోపాలరావు, భారతి, విజయలలిత, జి. వరలక్ష్మి, రమాప్రభ మున్నగు తారలు నటిస్తున్నారు. నిర్మాత: కె. ఎల్. చౌదరి.

Editd and Published by A.N. Raghavachar, No. 6-B, Murugesamudali Sireet, Madras-600001
Printed by G. Kulasekaram at Giridhar art Printers 17&19, Badrian Street, Madras-600001